క్లుప్తంగా

26న సర్వసభ్య సమావేశం

చౌటుప్పల్ : ఈ నెల 26న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సందీప్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీల ప్రత్యేకాధికారులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మోత్కూరు : బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన విజయ సంకల్ప బస్సు యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బుధవారం సాయంత్రం మోత్కూరుకు విజయ సంకల్ప బస్సు యాత్ర చేరుకుంటుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయ సంకల్ప యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పోచం సోమయ్య, బీజేపీ జిల్లా నాయకులు గుజ్జా సోమనర్సయ్య, ఏనుగు జితేందర్‌రెడ్డి, మరాటి అంజయ్య, ఉపాధ్యక్షులు ఎడ్ల రాము, ఆరె శ్రీనివాస్, గూడె మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండలానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట : మున్సిపాలిటీలోని యోగానంద నిలయం పక్కన గల ఖాళీ స్థలంలో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదాద్రి క్షేత్రానికి వచ్చే భక్తులతో పాటు పట్టణానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు, స్థానికులు ఉపయోగపడే విధంగా సులభ్ కాంప్లెక్స్‌ను నిర్మాణం చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మేడారం సమ్మక్క సారలమ్మ చరిత్రపై షూటింగ్



షూటింగ్‌లో పాల్గొన్న డైరెక్టర్ శ్రీనివాస్, నటీమణులు

రాజాపేట : తెలంగాణ ఉద్యమ గేయాల రచయిత కోదారి శ్రీనివాస్ డైరెక్షన్‌లో మంగళవారం మండలంలోని బూర్గుపల్లి శివారులోని ఏదులగుట్టపై మేడారం సమ్మక్క సారలమ్మ చరిత్రపై షూటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరాధ్య క్రియేషన్ ద్వారా డైరెక్టర్, రచన కోదారి శ్రీనివాస్, కెమెరామెన్ కోడెం అజేయ్ బృందం ఆధ్వర్యంలో జంపన్న, పగిడిద్దరాజు యుద్ధం, మారేడు అడవుల్లో అనే పాటను చిత్రకరించినట్లు కోదారి శ్రీనివాస్ తెలిపారు.

నోట్ బుక్స్ పంపిణీ

ఆలేరురూరల్ : మండలంలోని గొలనుకొండ, మందనపల్లి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు బందారపు మధు, మండల యూత్ అధ్యక్షుడు ఉట్కూరి సురేష్, మల్లయ్య, పూల నగయ్య, అంజయ్య, నరేందర్, సాయి, ప్రవీణ్, భాస్కర్ సుదర్శన్, ప్రశాంత్, రాములు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మోటకొండూర్: మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విజయ్, జయశ్రీ, బాలాజీ, ఉపేందర్, స్పందన, రేణుక, మల్లేష్, విజయరాణి, మహేశ్వరి పాల్గొన్నారు.

హడలెత్తిస్తున్న వీధి కుక్కలు

- గుంపులుగా తిరుగుతూ దడ పుట్టిస్తున్న శునకాలు
- పట్టణంలో రోజుకో చోట దాడులు
- గాయాలతో ఆస్పత్రుల్లో చేరుతున్న బాధితులు
- ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు



రహదారి బంగ్లా వద్ద గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలోని ఏ వీధిలో చూసినా, ఏ రోడ్లపై చూసినా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను హడలెత్తిస్తున్నాయి. రాత్రింబవళ్లు గుంపులు, గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులను వెంబడించి పరుగులుపెట్టిస్తున్నాయి. వీధికుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రివేళల్లో రోడ్లపై ప్రయాణించే వారు కుక్క కనబడితే చాలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. ఇక కొత్తవారి పరిస్థితి చెప్పనవసరం లేదు. కుక్కల భయంతో చిన్నారులు, మహిళలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. ప్రతిరోజు జిల్లాలో ఎక్కడో ఒక చోట వీధి కుక్కల బారిన పడి గాయపడిన సంఘటన జరుగుతూనే ఉంది. ఏదైనా సంఘటన జరిగినప్పుడే స్పందించే అధికారులు తరువాత పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

పది రోజుల్లో నలుగురిపై దాడి..

పట్టణంలో పది రోజుల వ్యవధిలో నలుగురిపై వీధి కుక్కలు దాడి చేసి గాయ పరిచాయి. ఈ నెల 8న అంగన్‌వాడీ టీచర్ ఉడుత నవత, మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంది అండాలు, హౌసింగ్ బోర్డు కాలనీలో మూడేళ్ల బాబు పూర్విక్‌లపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. ఈ నెల 17న ప్రధాన రహదారి గుండా పోతున్న ఓ వ్యక్తిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. పట్టణంలో వీటి బెడద రోజు రోజుకు పెరుగుతుందని అధికారులు తక్షణమే కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



భువనగిరి పట్టణంలో కుక్కల స్వైర విహారం చేస్తుడడంతో ఇబ్బందులు పడతున్నాం. ఇటీవల మా కాలనీలో ఒకేసారి ముగ్గురిపై దాడి చేసి గాయపరిచాయి. అదే రోజు రాత్రి అధికారులు తెలియజేసిన నేటి వరకు పట్టించుకోలేదు.

– భాస్కర్, హౌసింగ్‌బోర్డు కాలనీ

చర్య తీసుకుంటాం

భువనగిరి మున్సిపాలిటీలో కుక్కల నివారణ చర్యలు తీసుకుంటాం. కుక్కలను చంపేందుకు ఎలాంటి అధికారం లేదు. గతంలో కుక్కలకు కుటుంబ నియంత్రణ అపరేషన్లు చేయించాం. త్వరలో కుక్కల బెడద అరికట్టేందుకు చర్య తీసుకుంటాం.

– రామాంజులరెడ్డి, మున్సిపల్ కమిషనర్, భువనగిరి

ఘనంగా ఆలయ పునః ప్రారంభ వేడుకలు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో కనకదుర్గాదేవి ఆలయ పునః ప్రారంభ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామానికి చెందిన ఏనుగు సురేందర్‌రెడ్డి–సునందిని దంపతుల సహకారంతో పునర్నిర్మించిన ఆలయంలో మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గణపతి పూజ, పుణ్యావాచకం, పరిషత్ క్రచ్ఛత్రయాలు, రక్షాబంధన, పంచగవ్యప్రాసన, దీక్షాధారణ, గోపూజ, యాగశాలార్చన, శాలప్రవేశం, మంటప దేవతాహ్వానం, అఖండ దీపస్థాపన, అంకురార్పణ, జలాధివాసం, ధ్వజారోహణం, బలిహరణం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మదనభినోద్దండ విద్యా శంకరభారతీ ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ దాతలు ఏనుగు సురేందర్‌రెడ్డి–సునందిని దంపతులతో పాటు ఎంపీటీసీ యాస కవిత, మాజీ జెడ్పీటీసీ పి. పూర్ణచందర్‌రాజు, మాజీ సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, యాస లక్ష్మారెడ్డి, యాస ఇంద్రారెడ్డి, గడ్డం దశరథ గౌడ్, మల్లేశం గౌడ్, గజరాజు కాశీనాథ్, మురారిశెట్టి మల్లేశం, అయిలయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

భువనగిరి క్రైమ్ : భువనగిరి మండలంలో మంగళవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు.. భువనగిరి మండలంలోని కూనూరు గ్రామానికి చెందిన శ్రీశైలం, పోచంపల్లి గ్రామానికి చెందిన వంగూరి కుమార్ బైక్‌పై వలిగొండకు వెళ్తుండగా నందనం గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. అదేవిధంగా భువనగిరి పట్టణంలోని అర్బన్‌కాలనీకి చెందిన నల్లవెల్లి కుమార్ బైక్‌పై రాంచంద్రాపురం వెళ్తొస్తుండగా రామకృష్ణాపురం మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పడంతో కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మోత్కూరు : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరి పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు అంజయ్య, రాంప్రసాద్, దుర్గాప్రసాద్, రాంరెడ్డి, వెంకటయ్య, వెంకటాచారి, వెంకటేశ్వర్లు, లత, లలిత, లలితాకుమారి, మంజుల, సైదులు, వెంకన్న, రవి పాల్గొన్నారు.



భువనగిరిరూరల్ : గౌస్‌నగర్‌లో..

భువనగిరి రూరల్ : మండలంలోని గౌస్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. డీఈఓగా హర్షవర్ధన్, ఎంఈఓగా కిరణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలిగా శ్రీవిద్య అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరితా దేవి, ఉపాధ్యాయులు లింగారెడ్డి, విజయలక్ష్మి, అంజన్‌కుమార్ పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలంటే భయపడొద్దు



పరీక్ష పత్రాన్ని విడుదల చేస్తున్న ఎస్‌ఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

మోత్కూరు : విద్యార్థులు పరీక్షలంటే భయపడొద్దని మోత్కూరు ఎస్‌ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్ష పత్రాన్ని ఎస్‌ఐ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టాలెంట్ టెస్టులు నిర్వహించడం అభినందించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ఎస్‌ఎఫ్‌ఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్షుడు ఇంజ ప్రశాంత్, పాఠశాలల ప్రిన్సిపాల్స్ మరియన్న, భాస్కర్, ప్రతాప్ పాల్గొన్నారు.

28న ఎస్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు

ఆత్మకూరు(ఎం): ఈ నెల 28న ఎస్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టును నిర్వహించనున్నట్లు ఎస్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు యాస సుభాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. పరీక్షలంటే విద్యార్థుల్లో భయం తొలగించేందుకే టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం హరీష్, రాచమల్ల సాయి, సోమేశ్వర సాయి, అభినయ్, ఎలగందుల సాయి పవన్, ఎలిమినేటి సాయి, దిగోజు భరత్, రాము పలువురు ఎస్‌ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథంపై అవగాహన పెంచుకోవాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ

భువనగిరి : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పెన్షనర్స్ భవనంలో భౌతిక, రసాయన,, జీవ శాస్త్రం ఉపాధ్యాయ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఆలోచన శక్తిని పెంచే విధంగా బోధన ఉండాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కుమార్, భౌతిక, రసాయన శాస్త్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా భౌతిక, రసాయన శాస్త్రం ఫోరం అధ్యక్షుడు బుస రమేష్, జీవ శాస్త్రం ఫోరం జిల్లా అధ్యక్షులు కె.సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, రమేష్ పాల్గొన్నారు.

యాదాద్రి కొండపై దుకాణాలు కేటాయించాలి



వినతిపత్రం అందజేస్తున్న వికలాంగుల హక్కుల పోరాట సాధన సమితి నాయకులు

యాదగిరిగుట్ట:యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ఆవరణలో దివ్యాంగులకు దుకాణాలు కేటాయించాలని తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ గుత్తికొండ, జిల్లా అధ్యక్షుడు కనకబోయిన నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఈఓ రామకృష్ణారావు, అనువంశిక ధర్మకర్త బి.నర్సింహమూర్తిలకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వినర్ బండ జహంగీర్, ప్రధాన కార్యదర్శి మీసాల సుధాకర్, కార్యదర్శి ఇప్పల రమేష్, తుమ్మల రవి, మహిళా అధ్యక్షురాలు మీసాల శోభా, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మెరుగు శివకృష్ణ, తుమ్మల రవి, పల్లపు ఉమారాణి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణను లూటీ చేసిన బీఆర్‌ఎస్ నేతలు

చౌటుప్పల్ :తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్‌ఎస్ నేతలు లూటీ చేశారని టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జక్కలి అయిలయ్య విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంక్షేమ పథకాలలో నేతలు అవినీతికి పాల్పడ్డారన్నారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ ఖాళీ అవుతుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల నాటకాలు ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ మరోసారి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ.హన్ను భాయ్, నాయకులు సిలువేరు నర్సింహ్మా, నల్ల పర్వతాలు,బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, ఎండీ.వహీద్, తడక కోటేశ్వర్, సుంకరి జంగయ్య, పబ్బతి గోపాల్, గుర్రం నర్సింహా , చిన్నం కృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన



ఇంటర్నల్ మార్కులను పరిశీలిస్తున్న మానిటరింగ్ టీమ్

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాల పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల జాబితాను మంగళవారం విద్యా శాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నల్ మార్కుల జాబితా పరిశీలన మానిటరింగ్ సభ్యుడు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు గాదె వెంకటేశ్వర్లు, ఐతరాజు గిరివర్ధన్, ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్, ఎస్‌ఓ విజయలక్ష్మి, రాధకృష్ణ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి



ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులును సన్మానిస్తున్న నాయకులు

భువనగిరి క్రైమ్ : గీత కార్మికులకు నూతన గుర్తింపు కార్డులు ఇవ్వాలని కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు, జిల్లా అధ్యక్షుడు రాగీరు కృష్ణయ్య కోరారు. ఎక్సైజ్ సూపరిండెంట్‌గా బాధ్యలు స్వీకరించిన సెజ్జుం సైదులును మంగళవారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలను అమలు చేయాల కోరారు. ఈ కార్యక్రమంలో మద్దెల రాజయ్య, కోల వెంకటేశ్, పాండాల మైసయ్య, మచ్చ నర్సింహ, కొండ అశోక్, పల్సం స్వామి తదితరులు పాల్గొన్నారు.

వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

రామన్నపేట : మండలంలోని సిరిపురం శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి దేవాలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. యాగ్నికబ్రహ్మ నాగార్జున ఆచార్యులు ఆధ్వర్యంలో గణపతి, పుణ్యావాచన పూజలు నిర్వహించారు. రక్షబంధనం చేసి అగ్నిప్రతిష్ఠాపన చేశారు. ధ్వజారోహణం చేసి ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏళ్ల నాగమణిబుచ్చిరెడ్డి, ధర్మకర్త ఏళ్ల రాజశేఖర్‌రెడ్డి, రాపోలు రమేష్, ఆలయఅర్చకుడు అంజయ్య పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ

గుండాల : జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉపాధ్యాయుల భవనంలో మంగళవారం నిర్వహించిన డిస్ట్రిక్ లెవల్ సైన్స్ టాలెంట్ టెస్టులో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న సీహెచ్.శివ, పి.శ్రావ్యలు ఉత్తమ ప్రతిభ కనిబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ కె.సురేష్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు.

స్పెల్ విజార్డ్, డ్రామా పోటీల్లో..

ఆలేరురూరల్ : నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్ విజార్డ్, డ్రామా పోటీల్లో ఆలేరు మండలం కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు రక్షిత, దీపిక, రుచిత, సాయితీ, శ్రావణి పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధాయులు కె.రామచంద్రయ్య తెలిపారు.ఈ నెల 25న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పోటీల్లో పాల్గొని సత్తా చాటిన విద్యార్థినులను పలువురు అభినందించారు.

ఎంపీడీఓకు సన్మానం

భువనగిరి రూరల్ : మండల ఎంపీడీఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చిలుకూరి శ్రీనివాస్‌ను మంగళవారం పద్మశాలి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక అధ్యక్షుడు వల్లందాస్ ఆదినారాయణ, కోశాధికారి శ్రీరాం సత్తయ్య, ప్రధాన కార్యదర్శి చింతకింద శ్రీధర్, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షుడు భువనగిరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సీఐకి..

మోత్కూరు : మోత్కూరు ఎక్సైజ్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన రవిచంద్రారెడ్డిని మంగళవారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారోజు సంపత్, గుంటి సతీష్, సాయి, కౌశిక్ పాల్గొన్నారు.

పెసరు లింగారెడ్డికి ..

రాజాపేట : మండలంలోని చల్లూరు ఉన్నత పాఠశాలలో గత ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ జిల్లా కేంద్రానికి సెక్టోరియల్ అధికారిగా వెళ్తున్న పెసరు లింగారెడ్డిని మంగళవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు, రమేష్, ఉపాధ్యాయులు స్వామి, హరిప్రసాద్, ఆశాలత, వనజ పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులపై నేడు ఓపెన్ ఫోరం

భువనగిరి రూరల్ : మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులపై నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న తనిఖీలు మంగళవారం ముగిశాయి. దీంతో బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో పనులపై ఓపెన్ ఫోరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రోత్సాహక నగదు అందజేత

మోటకొండూర్: మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8,9,10వ తరగతి విద్యార్థులకు రూ.3వేల చొప్పు న శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రోత్సాహక స్కాలర్ షిప్‌లను అందజేశారు. కార్యక్రమంలో అమీర్‌పేట్ బ్రాంచ్ మేనేజర్ అనంతుల శోభన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కేతిరెడ్డి రఘురాంరెడ్డి, కొరటికంటి వినోద్‌కుమార్, జీవై దానయ్య, ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ, భాగ్యశ్రీ, సుల్తానా, పురుషోత్తం, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

పలువురికి ఆర్థికసాయం

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని చొల్లేరు గ్రామ జెడ్పీఉన్నత పాఠశాలకు చెందిన 2004–2005 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి పూర్వ విద్యార్థులు తనతో పాటు చదువుకున్న తోటి విద్యార్థిని చంద్రకళకు మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. చంద్రకళ భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో రూ.35వేలు అందజేసి తమ స్నేహాన్ని చాటుకున్నారు.

భువనగిరి(వలిగొండ) : మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన పరకాల స్వామి గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం రాష్ట్ర గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూ.15 వేల ఆర్థిక సాయాన్ని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి యాదయ్య అందజేశారు. కార్యక్రమంలో కిష్టయ్య, మద్దెల రాజయ్య, పలుసం స్వామి, పరకాల వెంకటేశం, గుండు శేఖర్, దశరథ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాలు

రాజాపేట : మండలంలోని చల్లూరు యాదాద్రి మేదారం, చిన్నమేడారం, లక్ష్మక్కపల్లి గ్రామాల్లో సమ్మక్క జాతరల సందర్భంగా ఆయా గ్రామాల్లో మంగళవారం బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తరలివెళ్లి జాతరల ప్రాంగణాల్లోని ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

రోడ్డు విస్తరణకు సహకరించాలి



దుకాణదారులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణకు ఇరువైపుల ఉన్న దుకాణాలు, ఇళ్ల యజమానులతో ఆయన మాట్లాడారు. విస్తరణ పరిధిలోని భవన నిర్మాణాలను తొలగించుకోవాలన్నారు. భవన నిర్మాణాలు తొలగించుకోకపోతే తామే తొలగించి దానికి అయ్యే వ్యయాన్ని వసూలు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో మంగళవారం ఉమా మహేశ్వర స్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, కొండోజు అంజనేయులు, రామిడి జంగారెడ్డి, బట్కీరు బీరప్ప, లక్ష్మయ్య శర్మ, హరిబాబు శర్మ పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

భువనగిరి(వలిగొండ) : మండలంలోని లోతుకుంట పరిధిలో గల మోడల్‌స్కూల్‌కు చెందిన వి ద్యార్థిని పల్సం భవ్యశ్రీ ఇటీవల ప్రకటించిన జే ఈఈ మెయిన్స్ ఫలితాలలో 83.58 మార్కులు సా ధించి మెయిన్స్‌కు అర్హత సాధించింది. ఈ సందర్భంగా పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కా ర్యక్రమంలో ప్రిన్సిపల్ రాము, రమేష్, అనసూయ, ప్రవీణ్, పూర్ణిమ, సుస్మిత,కనక దుర్గ, రవీందర్‌రెడ్డిలు విద్యార్థిని అభినందించి సన్మానించారు.

అవినీతికి పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు పీఏసీఎస్‌లో అవినీతికి పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ పీఏసీఎస్ మాజీ డైరెక్టర్లు మంగళవారం జిల్లా సహకార అధికారి ప్రవీణ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ డైరెక్టర్లు బొబ్బల బాలకృష్ణారెడ్డి, పిట్ట రాంరెడ్డి మాట్లాడుతూ పీఏసీఎస్‌లో ధాన్యం కొనుగోళ్లు, విత్తనాలు, ఎరువుల విక్రయాల్లో అక్రమాలు జరిగాయన్నారు. గతంలో తాము చేసిన ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ చేపట్టి రూ.44 లక్షల అక్రమాలు జరిగాయని నిర్ధారించారన్నారు. అక్రమాలు నిరూపితమైన బాధ్యులపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇ ఉన్నతాధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడిన వారి నుంచి నిధులను రికవరీ చేసి బాధ్యులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్లు పాటి బుచ్చిరెడ్డి, వాకిటి మల్లారెడ్డి, పక్కీరు జంగారెడ్డి, ఉడుతల జంగయ్య, భారతమ్మ, పొన్నయ్య పాల్గొన్నారు.

దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొగులయ్య



మొగులయ్య

రామన్నపేట : మండల కేంద్రానికి చెందిన నకిరేకంటి మొగులయ్య బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బండారు శృతి, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యుడు పీవీ శ్యాంసుందర్‌రావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, నాగం వర్షిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాల వార్షికోత్సవానికి రావాలని ఆహ్వానం

భువనగిరిటౌన్ : పట్టణంలో గల ఖదీమ్ జామియా ఇస్లామీయ అరేబియా స్కూల్ వార్షికోత్సవంలో పాల్గొనాలని కోరుతూ పట్టణ జలీల్‌పుర మస్జిద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి ఆధ్వర్యంలో మజ్లీస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీని మంగళవారం హైదరాబాద్‌లో కలిసి ఆహ్వానించారు. మార్చి 10న నిర్వహించే వార్షికోత్సవంలో పాల్గొనాలని కోరుతూ పుష్పగుచ్ఛం అందజేశారు. కలిసిన వారిలో కమిటీ ప్రధాన కార్యదర్శి కాజం అహ్మద్, ఉపాధ్యక్షుడు ముస్తఫా ఖాద్రీ, అబ్దుల్ వాహెద్, రహీమ్, ఫైజ్ ఉర్ రహ్మాన్, అక్బర్ షరీఫ్ తదితరులు ఉన్నారు.